# బారులు తీరుతున్న మక్కల ట్రాక్టర్‌లు






ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 16 మే, 2026 | పేజీలు :06

# ప్రతి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పర్యవేక్షించాలి

కొనుగోలు, రవాణాలో ఎలాంటి సమస్య లేకుండా చూడాలి

✻ ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి :మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్



**ప్రజాపక్షం/వెల్దుర్తి:**ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండాలని, అధికారులు ప్రతి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించాలని ✻కొనుగోలు, రవాణాలో ఎలాంటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. వెల్దుర్తి మండల కేంద్రంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తహాసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి కలెక్టర్ ప్రతి మాసింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని కొనుగోలు ప్రక్రియలో. జాప్యానికి తావు లేదన్నారు. కొనుగోలు రవాణాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. రవాణా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. సరిపడా లారీలు కొనుగోలు కేంద్రాలకు పంపాలని ఆదేశించారు. కచ్చితమైన రిజిస్టర్లు ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని శుభ్రపరచాలని తాలు, రాళ్ల ,మట్టి గుల్లలు లేని నాణ్యమైన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు రైతుల సహకరించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ పరికరాలు అందుబాటులో లేకపోతే మరొక చోట నుంచి తెప్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.


# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు ?

ప్రమాదాలు జరిగితే కానీ పట్టించుకోరా?



**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలోని సంవత్సరాలు గడుస్తున్న పూర్తికాని బ్రిడ్జ్ పనులు వాహనాదాలకు సౌకర్యం రెండు వరసల రహదారి నిర్మాణం చేపట్టారు రేగోడ్ మర్పల్లి గ్రామాల మధ్య వంతెన నిర్మాణం చేయల్సి ఉంది రెండు వైపులా రహదారి విస్తరణ చేసినప్పటికీ మధ్యలో బ్రిడ్జ్ పనులు నిర్మాణం చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు ప్రభుత్వాలు మారిన ఫలితం లేదు అని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయిని వాహనా దారులు ఆందోళన చెందుతున్నారు ఏళ్ల తరబడి నిర్లక్ష్యంగా వదిలేయడంతో సంబంధిత అధికారులు తీరు పై ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు ఇప్పటికైనా స్పందించి అసంపూర్తి రహదారి, వంతెన నిర్మాణాన్ని పనులు పూర్తిచేసి సమస్య పరిష్కరించాలని వాహన దారులు ప్రజలు కోరుతున్నారు

# ప్రధాన రహదారిలో మురుగు నీరు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాల సందర్భంగా ఒకవైపు అంతర్గత రహదారుల నిర్మాణాలకు మెరుగులు పెడుతున్న అధికారులు గోదావరి ప్రధాన రహదారిని గాలికి వదిలేసారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గోదావరి తీరానికి వెళ్ళే ప్రధాన రహదారిపై మురుగు నీటి ప్రవాహం భక్తుల పాలిట శాపంగా మారింది. గతంలో ఇరుకుగా మారిన గోదావరి ప్రధాన రహదారిలో కొంత మేర విస్తరణ జరిపిన అధికారులు మురుగు కాలువలు (సైడ్ డ్రేన్స్) నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రధాన రహదారిపై ప్రయాణ ప్రాంగణం నుండి మొదలుకొని రహదారికి ఇరువైపులా ఆనుకుని ఉన్న హోటల్లు, ప్రైవేట్ వసతిగృహాల నుండి వదిలిన మురుగు నీరు రోడ్డుపై సెలయేరులా విస్తరించి దుర్గంధం వ్యాపిస్తుందని భక్తులు ఆరోపిస్తున్నారు. గోదావరి తీరానికి రాకపోకలు కొనసాగించే కాలినడక భక్తులు గోదావరి ప్రధాన రహదారిపై పారుతున్న మురుగు నీటిని పట్టించుకోని సంబంధిత అధికారులపై మండిపడుతున్న భక్తులు, స్థానికులు రహదారిపై మురుగు నీరు పారకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# జాతీయ రహదారిపై రైతుల ఆందోళన




కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే త రలించాలని డిమాండ్ చేస్తూ జనగామ మండలంలోని పెంబర్తి వద్ద రైతులు హైదరాబాద్-హన్మకొండ జాతీయ రహదారిపై ఆందోళన చేశారు. ధాన్యాన్ని రోడ్డుపై కుప్పగా పోసి నిప్పుపెట్టారు.

# రిటైర్డ్ ఉద్యోగస్తుల డబ్బులను తక్షణమే చెల్లించాలి




రిటైర్డ్ ఉద్యోగస్తుల బెనిఫిట్స్ తక్షణం చెల్లించాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగుల బెన్‌ఫిట్స్ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.

వివరాలు మెయిన్‌లో ...

# సాహిత్యం జీవనవిధానాలను భాష ద్వారా వ్యక్తపరిచే కళ



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** సాహిత్యం అంటే మనుషుల భావాలను జీవన విధానాలను భాష ద్వారా వ్యక్తపరిచే ఒక కళ మాత్రమే కాదని దేశభక్తి, ప్రకృతి సౌందర్యం, సామాజిక సమస్యలు వంటి భావాలు వ్యక్తమవుతాయని ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజామనోహరబాబు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 99రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం వరంగల్ హంటర్రోడ్లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠంలో సాహిత్య మరియు కళాత్మక సదస్సు ఘనంగా జరిగింది. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్యఅతిధిగా గన్నమరాజు గిరిజామనోహరబాబు, విశిష్ట అతిధిగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు, ప్రజాపాలన నోడల్ అధికారి విశ్వవిద్యాలయం ఆచార్యులు బి. హెచ్ పద్మప్రియ పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజామనోహరబాబు సాహిత్యంపై విశ్లేషాణాత్మక ప్రసంగం చేశారు. భాష, అలంకారాలు, పదప్రయోగం, వాక్యనిర్మాణం వంటి అంశాలను వివరించారు. తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ విద్యార్థులు సాహిత్యం, కళలపట్ల లోతైన అధ్యయనం చేయాలని, పరిశోధక విద్యార్థులు సాహిత్యం, కళలపై అభిప్రాయాలు పంచుకోవడం ద్వారా విశ్లేషణాత్మకమైన ఆలోచన పెరుగుతుందని అన్నారు. అలాగే సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి జరుగుతోందని పరిశోధనావిద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని, వరంగల్ లోని జానపద గిరిజన విజ్ఞానపీఠం అస్థిత్వాన్ని కాపాడే దిశగా అభివృద్ధి చేస్తామని అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుల వారు ఎన్నో వినూత్నకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, విద్యాత్మక విషయాలలో, సిలబస్ మార్పులు తదితర విషయాలపై మార్పులు, అభివృద్ధి చేపట్టారని అన్నారు. అనంతరం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ ఎండీ రాజ్మొహ్మద్ పీఠం లైబ్రరీకి 216 పుస్తకాలు అందచేశారు. ఈ సంరద్భంగా రాజ్మొహ్మద్ను వీసీ నిత్యనందరావు, రిజిస్ట్రార్ హనుమంతరావు సన్మానించారు. ఈ వీసీ నిత్యానందరావు మాట్లాడుతూ లైబ్రరీకి పుస్తకాలను అందజేయడం వలన విద్యార్థులకు ఉపయోగపడతాయని అన్నారు. పీఠం సిబ్బంది అతిధులను సన్మానించారు. సభానంతరం విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థులు పత్రసమర్పణ చేశారు. కార్యక్రమంలో కవులు రామాచంద్రమౌళి, వల్సపైడి, విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ వనజా ఉదయ్, డాక్టర్ రత్నశ్రీ, డిప్యూటి రిజిస్ట్రార్ బాలోజీనాయక్, ఏఆర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ రంగారావు, పీఠం సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ ఆమేర్ ఆలీ ఖాన్, పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరేపల్లి రవి కుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, బుక్బేరర్ సిద్దోజు సునంద, గెస్ట్ లెక్చరల్ డాక్టర్ నోముల రాజు, డాక్టర్ సిబ్బంది ఆంజనేయులు, ఆశోక్, సులోచన, కస్తూరిబాయి, పరిశోధకులు సోనబోయిన సతీష్, శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గట్టుమల్లికార్జునస్వామి దేవాలయ హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయ హుండీని శుక్రవారం వరంగల్ డివిజన్ దేవాదాయధర్మాదాయశాఖ పరిశీలకులు డి అనిల్కుమార్ ఆద్వర్యంలో లెక్కించగా రూ,2,36,408 వచ్చాయని శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్రావు తెలిపారు.ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ 28.03.2026.నుండి 15.05.2026 వరకు 48 రోజులకు గాను టికెట్ల ద్వారా రూ,53,218,వివిధ రకాల అర్జిత సేవల ద్వారా రూ,1,83,190 ఆదాయం వచ్చిందని తెలుపుతూ భక్తులు వేసవికాలన్ని దృష్టిలో ఉంచుకొని అధిక సంఖ్యలో సకుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీగట్టుమల్లికార్జునస్వామి వారిని దర్శించుకొని మొక్కులు సమర్పించుకోవడం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ డివిజన్ దేవాదాయ ధర్మాదాయశాఖ పరిశీలకులు డి అనిల్ కుమార్,శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్రావు,అలయ అర్చకులు మహేశ్శర్మ, ఒగ్గు పూజారులు,నాయిబ్రాహ్మణులు, ఆలయ సిబ్బంది,శ్రీలక్ష్మి వేంకటేశ్వర సేవాసమితిసభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడద్దు.. అండగా ఉంటాం


### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**ప్రజాపక్షం /నడికూడ :** ఇటీవల రేగొండ మండలంలో జరిగిన కారు ప్రమాదంలో గాయపడి హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నడికూడ మండల కేంద్రానికి చెందిన ఊర మౌనిక, ఊర హనీవిత,మాదారపు భాస్కరరావు, మమత,ఓరగంటి సంధ్యరాణిలను పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెబుతూ, "అధైర్యపడొ ద్దు ..మీకు మేము అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు. అలాగే ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.స్థానిక మండలం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణలో మాక్ డ్రిల్స్ స్పందన కీలకం

### రెవెన్యూ డి.ఎం కార్యదర్శి దాసరి హరిచందన



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, అటవీ అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడంలో మాక్ డ్రిల్స్ కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రెవెన్యూ విపత్తు నిర్వహణ కార్యదర్శి దాసరి హరిచందన అన్నారు. ఎక్సర్సైజ్కు సంబంధించి పలు జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, జిల్లాల యంత్రాంగంతో శుక్రవారం హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటైర్డ్ మేజర్ జనరల్ సుధీర్ బాహల్, రాష్ట్ర అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ లతో కలిసి రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్మెంట్ సెక్రటరీ దాసరి హరిచందన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 18న వివిధ జిల్లాల్లో రాష్ట్ర స్థాయి మాక్ ఎక్సర్సైజ్లు జరగనున్నాయి తెలిపారు.2025 డిసెంబర్ లో నిర్వహించిన మాక్ డ్రిల్స్ విపత్తు పరిస్థితుల్లో వివిధ శాఖల నుండి త్వరిత స్పందన, సమన్వయ సేవలను నిర్ధారించడంలో ఎంతో ఉపయోగపడ్డాయని కార్యదర్శి అన్నారు. ఇటువంటి మాక్ డ్రిల్స్ క్షేత్ర స్థాయిలో లోపాలను గుర్తించడంలో సహాయపడతాయని, శాఖలు క్రమబద్ధమైన పద్ధతిలో ప్రణాళిక, సంసిద్ధతను మెరుగుపరచుకోవడానికి అవకాశం కల్పిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ శ్రీ విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ మే 18న జరిగే వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, అటవీ అగ్ని ప్రమాదాలపై మాక్ ఎక్సర్సైజ్లలో దాదాపు 60 శాఖలు, కేంద్ర ఏజెన్సీలు పాల్గొంటాయని చెప్పారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సహకారంతో తెలంగాణ 2025 డిసెంబర్లో వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై మొదటిసారి మాక్ డ్రిల్స్ నిర్వహించిందని, ఇది అంతర్ శాఖ సంసిద్ధతను. విపత్తులకు త్వరిత స్పందనను గణనీయంగా బలోపేతం చేసిందని ఆయన అన్నారు. 2026 సంవత్సరానికి వరదల సంబంధిత మాక్ డ్రిల్స్ 13 జిల్లాల్లో, పారిశ్రామిక ప్రమాద డ్రిల్స్ ఐదు జిల్లాల్లో, అటవీ అగ్ని మాక్ డ్రిల్స్ నాలుగు జిల్లాల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎక్సర్సైజ్ల విజయవంతమైన నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అన్ని శాఖలను ఆయన ఆదేశించారు.న్యూఢిల్లీ నుండి వర్చువల్గా సమావేశంలో పాల్గొన్న ఎన్డీఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బాహల్ (రిటైర్డ్ మేజర్ జనరల్), వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, అటవీ అగ్ని పరిస్థితుల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల పాత్రలు, బాధ్యతలపై వివరణాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు.18న జరిగే రాష్ట్ర స్థాయి మాక్ డ్రిల్స్ ఏర్పాట్లకు సంబంధించి ఆయన అనేక సూచనలు కూడా చేశారు. ఈ ప్రజెంటేషన్లో అంతర్శాఖ సమన్వయం, ప్రణాళిక, ఇన్సిడెంట్ రెస్పాన్స్ సిస్టమ్ మార్గదర్శకాలు, సహాయ శిబిరాల ఏర్పాటు, ఆసుపత్రి సంసిద్ధత, అటవీ అగ్ని ప్రమాదాలను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన నివారణ చర్యల గూర్చి వివరించడం జరిగింది. హనుమకొండ కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జి డబ్ల్యూ ఎం సి కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ భూక్య సంజీవ్, డీడబ్ల్యువో విశ్వజ, మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి, హనుమకొండ ఏసిపి నరసింహారావు, జి డబ్ల్యూ ఎం సి అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ లింగం, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి రవి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరి దర్శక్ పర్యాటక గైడ్లకు శిక్షణ

**ప్రజాపక్షం/ములుగు:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్న తెలంగాణ పర్యాటక శాఖ, ములుగు జిల్లాలో గిరి దర్శక్ పర్యాటక గైడ్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. కర్రిగుట్టల ప్రాంతంలోని పర్యాటక కేంద్రాల్లో గైడ్లుగా సేవలందించేందుకు ఎంపికైన యువతకు ఈ శిక్షణ కార్యక్రమాలను జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేకాన్ ఐపిఎస్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో రామప్ప, మేడారం, లక్నవరం, మల్లూరు, బోగత జలపాతం లాంటి పర్యాటక చారిత్రక ప్రదేశాలను సందర్శించే పర్యాటకులకు వాటి ప్రాముఖ్యతను విస్తరించి రాష్ట్రంలో ములుగు జిల్లాను పర్యాటక రంగంలో ముందుంచడానికి గైడ్లు కృషి చేయాలని, పర్యాటకులకు సేవలను అందించి వారి మన్నలను పొందాలని అన్నారు. పర్యాటకుల పట్ల గైడ్లు అనుసరించాల్సిన విధానాలపై ఉమ్మడి జిల్లా పర్యాటక అధికారి శివాజీ, రామప్ప టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ అవగాహన కల్పించారు.

**పర్యాటక సమాచార మొబైల్ మ్యూజియం అద్భుతం**
**ఎస్ఫి సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపిఎస్**


తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ మ్యూజియాన్ని ములుగు జిల్లా ఎస్పి ప్రారంభించారు. ములుగు ఎస్పి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మొబైల్ మ్యూజియంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన ఛాయా చిత్రాలు, ప్రత్యేక ఆకర్షణలు, పర్యాటక విశేషాలు ప్రదర్శనకు ఉంచగా ఎస్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మ్యూజియం సందర్శించిన అనంతరం మాట్లాడుతూ మొబైల్ మ్యూజిఎం అద్భుతంగా ఉందని, రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారం అద్భుతంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్పి మనన్ భట్ ఐపిఎస్, డిఎస్పి రవీందర్, డిపిఆర్ఓ రఫీక్, డిటిఓ శివాజీ, గైడ్ విజయ్ కుమార్, టూరిస్ట్ పోలీసులు అరుణ్, శ్రీకాంత్, టూరిజం సిబ్బంది ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ములుగు:**జిల్లాలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రం వద్ద సమగ్ర శిక్షణ కమ్యూనిటీ మొబిలైజింగ్ కోఆర్డినేటర్ గుల్లపెల్లి సాంబయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్దార్థ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఏదో ఒక విభాగంలో ప్రతిభావంతులై ఉంటారు. వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, వారి పట్ల జాలి చూపకుండా వారికి మక్కువ ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం సమగ్ర శిక్షణ, అలింకో సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఉపకరణాల పంపిణీ కార్యక్రమంంలో విద్యార్థుల అవసరాలను బట్టి వారికి ఉపకరణాలను డిఇఒ సిద్దార్థ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సమగ్ర శిక్షణ కమ్యూనిటీ అండ్ మొబిలైజింగ్ కోఆర్డినేటర్ గుల్లపెల్లి సాంబయ్య మాట్లాడుతూ అలింకో సంస్థ జిల్లాలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలు అందజేయడానికి ముందుకు రావడం హర్షనీయమని, ఈ కార్యక్రమంలో 46 మంది విద్యార్థులకు 58 ఉపకరణాలను అందజేయడం జరిగిందని వారు అన్నారు. కావున ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు బాధపడకుండా పిల్లలను సమీప పాఠశాలకు లేదా మీ మండల కేంద్రంలోని భవిత కేంద్రానికి విధిగా పంపించాలని భవిత కేంద్రం వద్ద విద్యార్థుల అవసరాలను గుర్తించి తదనగుణంగా విద్యాబోధన చేయడం జరుగుతుందని, వారికి అనుగుణమైన అభ్యసన పరికరాలు అందుబాటులో ఉన్నాయని వారు అన్నారు. డిసిఈబి కార్య దర్శి ఈ సూర్య నా రాయణ, సమగ్ర శిక్షణ కోఆర్డినేటర్లు సైకం శ్రీనివాస్ రెడ్డి, బి శ్యా మ్ సుందర్ రెడ్డి, స్థానిక మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరు పతి, అలింకో ప్రతినిధులు పట్నాయక్, గణేష్లతో పాటుగా జిల్లా లోని ఐఈఆర్పిలు 46 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## ఎడ్యుకేషన్ డే సందర్భంగా గూడూరు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**ప్రజాపక్షం/గూడూరు;**తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఎడ్యుకేషన్ డే సందర్భంగా గూడూరు శాఖ గ్రంథాలయంలో ప్రత్యేక పుస్తక ప్రదర్శన నిర్వహించారు. శాఖ గ్రంథాలయ అధికారి మెరుగు నరేష్ ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనకు విద్యార్తులు ప్రజాప్రతినిధులు పుస్తకాభిమానులు ఆసక్తిగా హాజరయ్యారు.ఈకార్యక్రమంలో గూడూరు మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గోని పుస్తకాల ప్రాధాన్యతను వివరించారు. సమాజ అభివృద్ధికి విద్య గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమని ఆమే పేర్కోన్నారు.యువత పుస్తక పఠనంపై ఆస్తకి పెంపోందించుకొవాలని సూచించారు.విద్యార్థులు పోటి పరీక్షలకు సిద్ధమయ్యే క్రమంలో గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాల ని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి ఎలమందల శ్రీనువాస్ సునీల్ చంద్పాషా తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెండేడ్ల ప్రభాకర్ ప్రవీణ్ తండ్రి రెండేడ్ల వెంకటయ్య, బక్క సోమలక్ష్మి ఇటీవల అనారోగ్యాలతో మరణించగా శుక్రవారం బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు లేతకుల రంగారెడ్డి పరామర్శించారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 50 కెజిల బియ్యం, ఆయిల్ క్యాన్‌లను అంద జేశారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి, దేశబోయిన ఉపేందర్, పుల్ల ఎల్లగౌడ్, వీరమనేని సత్యనారాయణ, పెండ్లి వెంకన్న, కాసరపు రాంరెడ్డి, పెండ్లి రవి, గిరికత్తుల కొమురయ్య, గుంటుక నాగరాజు, కొత్త నాగిరెడ్డి, ఉబ్బని ప్రసాద్, చౌద దేవేందర్, గజ్జి మల్లేష్, పెండ్డి రమేష్, పట్నం సురేష్, యూత్ నాయకులు రామారపు బాబు, పెండ్లి దేవేందర్, పాల్గొన్నారు.

## బండి భగీరథను తక్షణమే అరెస్టు చేయాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** మైనర్ బాలికను మానసికంగా బెదిరించి అత్యాచారానికి పాల్పడిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని ప్రగతి శీల ప్రజా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య దుర్గయ్య నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫోక్సో కేసు నమోదైన బండి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కొడుకును కాపాడుకోవడానికి మైనర్ బాలిక కుటుంబాన్ని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, బండి సంజయ్‌ను తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే 8వ తేదీ నుండి భగీరథ్‌పై ఫోక్సో కేసు నమోదు చేసి రోజులు గడుస్తున్నప్పటికి పోలీస్ యంత్రాంగం అరెస్టు చేయడంలో సంబంధిత పోలీస్ శాఖ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దేశంలోని చట్టాలు న్యాయస్థానాలు పేదొడికి మాత్రం న్యాయం చేయడంలో నిర్లక్ష్యం చూపుతూ డబ్బునోడికి మాత్రం చుట్టంగా మారుతున్నాయడానికి బండి భగీరథ్ సంఘటనే నిదర్శనమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీకి మహిళల రక్షణ పట్ల బేటి పడావో పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే బండి సంజయ్‌ను మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనాన్ని వీడి మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని బండి సంజయ్ కుటుంబం నుండి మైనర్ బాలిక కుటుంబానికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. మైనర్ బాలికకు న్యాయం చేయని పక్షంలో రాష్ట్ట వ్యాప్తంగా ప్రగతి శీల ప్రజా సమితి పార్టీ ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాన్ని చేస్తామని ఆయన హెచ్చరించారు.

# బండి భగీరథను అరెస్టు చేయాలి




**ప్రజాపక్షం/తొర్రూరు :** అమ్మాయిని మోసం చేసి పోస్కో కేసులో బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ (ఎంఎల్)మాస్‌లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బండి భగీరథ్‌ను అరెస్టు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ సిపిఐ మాస్‌లైన్ ఆధ్వర్యంలో శుక్రవారం తొర్రూరు బస్టాండ్ సెంటర్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులే అనే సూత్రం అపహాస్యం అవుతుందని అన్నారు. సామాన్యుడికో న్యాయం మంత్రి కొడుకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. చట్టాలను గౌరవిస్తూ సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన కేంద్రమంత్రి తప్పించుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు. చేసిన తప్పును కప్పి పుచ్చుకోవడానికి హనీట్రాప్ అంటూ మైనర్ అమ్మాయి పైనే తిరిగి కేసు నమోదు చేయించడం అనైతికమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయంపై స్పందించాలన్నారు. బండి సంజయ్‌ని కేంద్ర మంత్రిగా బర్తరప్ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ (ఎంఎల్)మాస్‌లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి బండి భగీరథ్‌ను రక్షిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ ఏరియా నాయకులు మాచర్ల మంగళపల్లి మురళి, రామస్వామి, పీవైఎల్ నాయకులు పాడియా సురేందర్, వెంకన్న, సత్యం, లింగమ్మ, సుశీల పాల్గొన్నారు.

## పుస్తకం పఠనంతో విజ్ఞానం... సమాజానికి వికాసం




**ప్రజాపక్షం/మహబూబాబాద్:** పుస్తక పఠంతో విజ్ఞానం సంపాదించుకోవడమే కాకుండా సమాజాన్ని వికాసవంతంగా తీర్చిదిద్దడానికి ఉపయోగపడతాయని ఆపుస్తకాల సముదాయం గ్రంథాలయాలతోనే సాధ్యమని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అయినా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుంచి 17 వరకు ,ఈరోజు ఐదవ రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పుస్తకం చదవండి జ్ఞానం పెంపొందించుకోండి సమాజాన్ని వెలిగించండి అని అన్నారు, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని సంపాదించాలని మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా పుస్తకాలతో స్నేహం చేయాలని మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో , గ్రంథాలయ పాఠకులకు కావలసిన వసతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని పాఠకులు తమ సమస్యలను నేరుగా తనకు తెలియజేయాలని సూచించారు, సమాజ అభివృద్ధి కి విద్య ఎంతో ముఖ్యమని ప్రతి విద్యార్థి ఉన్నంత లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి శ్రీలత, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, సీనియర్ పాఠకుడు టీవీ రామనర్సయ్య, డివిస్ఓ అప్పారావు , ఏ సి జి, మందుల శ్రీరాములు, ఏ ఎస్ సి సంతోష్, ముక్క లక్ష్మణరావు, నరసింగ శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ గ్రంథపాలకులు, జి విజేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్ ,భూలక్ష్మి , యాదమ్మ బాబా , పుస్తక ప్రియులు , పాఠకులు , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను ఉపసంహరించాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** కేంద్ర మోదీ ప్రభుత్వ వినాశనకర విధానాలతో ప్రజలపై మోయలేని భారాలు పెరుగుతున్నాయని, పేద మధ్యతరగతి ప్రజలపై ఏమాత్రం ప్రేమ ఉన్న తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను ఉపసంహరించాలని లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు. నర్సంపేట పట్టణంలోని పార్టీ కా ర్యాలయంలో డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షత న జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పొదుపు చర్యలు పాటించాలని చెప్తూనే మోదీ ప్రభుత్వం గ్యాస్, డిజిల్ ,పెట్రోల్ ధరలను పె ంచడం ఎంతవరకు సమంజసమన్నారు. నల్లధనాన్ని వెలికి తీస్తామ ని, పేదలకు రూ.15 లక్షలు పంచుతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ధరలు దించుతామని హామీలు ఇచ్చి అ ధికారంలోకి వచ్చి ఆచరణలో అందుకు విరుద్ధంగా పాలన కొనసాగించడం సిగ్గుచేటు అన్నారు. యుద్ధాలను ప్రేరేపించే అమెరికా ట్రంప్ విధానాలకు వత్తాసు పలుకుతూ ప్రపంచ అశాంతికి కార ణం అవుతున్నారని ప్రపంచంలో అత్యంత జనాభా కలిగిన మన దే శానికి తీవ్రమైన హాని కలిగిస్తూ ప్రజా ప్రయోజనాల కన్నా ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే మిన్నగా ఊడిగం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మోదీ ప్రభుత్వం దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు , రాష్ట్ర కమిటీ సభ్యులు, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి , జిల్లా కమిటీ సభ్యులు ,కేశెట్టి సదానందం, కలగొట్ల యాదగిరిపాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు సస్పెన్షన్

**ప్రజాపక్షం/తొర్రూరు :** పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు హరిపిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట అశోక్ తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హరిపిరాల కాంగ్రెస్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెవిటి లింగమ్మ సధాకర్ ఓటమికి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కారకులు అయ్యారని, పార్టీ క్రమశిక్షణ చర్యలో భాగంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన రావుల కిషన్‌రెడ్డి, చెంచర్ల సోమన్న, వల్లపు యుగేందర్‌లను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటి నుండి వారికి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చెవిటి సదాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మనబోయిన వెంకన్న యాదవ్, తలారి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యేదొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు లావుడ్య తిరుమల్ చౌహాన్ ఆధ్వర్యంలో నెక్కొండ బ్లాక్ ప్రెసిడెంట్, హెడ్ క్వార్టర్ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 52 మంది లబ్దిదారులకు రూ.15.50 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందుల సమయంలో ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి సాయికృష్ణ, మాదాటి శ్రీనివాస్, పత్తిపాక సర్పంచ్ లావుద్య సామ్య నాయక్, పనికర సర్పంచ్ కోల లక్ష్మ ణ్, గోట్ల కొండ సర్పంచ్ భూక్య జనార్థన్, రామారపు రాము, దయ్యాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** మండలంలోని చిలపల్లి గ్రామంలో జరిగిన భారీ చోరీ ఘటనపై నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి స్పందించారు. శుక్రవారం బాధితుడు రాములు ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. దొంగతనం జరిగిన తీరును, పోయిన బంగారం,నగదు వివరాలను తెలుసుకున్న ఎమ్మెల్యే పోలీసులను వెంటనే లోతైన విచారణ చేపట్టాలని ఆదేశించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ సహాయంతో ఆధారాలు సేకరించి నిందితులను త్వరగా పట్టుకోవాలని సూచించారు. సామాన్య ప్రజల కష్టార్జితాన్ని దోచుకోవడం అమానుషమని పేర్కొంటూ బాధిత కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. మండలంలో రాత్రి వేళ పోలీస్ గస్తీ పెంచాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## మేధో వికాసానికి గ్రంథాలయాలు దోహదం




**ప్రజాపక్షం/తొర్రూరు :** మేధో వికాసానికి గ్రంథాలయాలు దోహదపడుతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.రాములు తెలిపారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా కళాశాల లైబ్రేరియన్ యస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాములు అధ్యక్షత వహించగా లైబ్రరీ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ విద్యార్థుల మేధో వికాసానికి, జ్ఞానార్జనకు గ్రంథాలయాలు దేవాలయాల వంటివని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు డిజిటల్ లైబ్రరీలను, అందుబాటులో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శ్రీనివాస్, అధ్యాపక బృందం శాంతికుమార్, రవీంద్రారెడ్డి, సుజాత, పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న మహేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** తొర్రూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా మహేందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తానని చెప్పారు. తొర్రూరులో ఎస్ఐగా కొనసాగిన గొల్లముడి ఉపేందర్ బదిలీపై వెళ్లారు.

## వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మండల కేంద్రంలో వాస్విక్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంలో ప్రజలకు మజ్జిగ పంపిణి చేశారు. ఈ సందర్భంగా నిడిగొండ నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చాలనే ఉన్నత లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భూపాల్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమేష్‌రెడ్డి, స్వామి, భాస్కర్, నరేష్, రవీందర్ రెడ్డి, గణేష్, మహిపాల్ రెడ్డి, మల్లయ్య, ఆంజనేయులు, పాల్గొన్నారు.

## లీడ్ ఎడ్యు ఫెస్ట్ నృత్య ప్రదర్శన పోటీలకు అపూర్వ స్పందన



**ప్రజాపక్షం/నర్సంపేట :** లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లీడ్ ఎడ్యుఫెస్ట్ 2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శన పోటీలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాభిమానుల నుంచి ఈ పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కాసుల రవికుమార్,శోభారాణిలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రముఖ విద్యావేత్త కంది గోపాల్ రెడ్డి, డాక్టర్ మోహన్ రావులు హాజరై విద్యార్థులను అభినందించారు. సంప్రదాయ కళలను పరిరక్షిస్తూ యువతలో సాంస్కృతిక చైతన్యం పెంపొందించాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ లీడ్ ఫౌండేషన్ గత 20 సంవత్సరాలుగా విద్య, సాహిత్యం, పర్యావరణం, సామాజిక సేవా రంగాల్లో నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందించడం ద్వారా లీడ్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. విద్యతో పాటు కళలు, సంస్కృతికి ప్రాధాన్యం ఇస్తూ యువతను సరైన దిశలో నడిపిస్తున్నారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని కొనియాడారు. నాట్య గురువు పరంజ్యోతి ఆధ్వర్యంలో శిష్యులు అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కళా ప్రతిభను వెలికితీయడంలో లీడ్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో సంతోష్, సతీష్, రాకేష్, నందగోపాల్, స్రవంతి, సంజన, నరసింహస్వామి, మధుషా సరస్వతి, అఖిల పాల్గొన్నారు.

# దొంగతనం జరిగిన ప్రదేశంలో వివరాలను తెలుసుకుంటున్న పోలీసులు

### అర్థరాత్రి చైన్ స్నాచర్ల హల్‌చల్

### బంగారం అపహరణ



**ప్రజాపక్షం/తొర్రూరు :** మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో అర్థరాత్రి చైన్ స్నాచర్లు రెచ్చిపోయి హల్‌చల్ చేశారు. గ్రామంలో సుమారు అర్థరాత్రి ఒంటిగంటకు ఇండ్ల వద్ద దుండగులు చోరీలకు పాల్పడి సుమారు ఏడు తులాల బంగారాన్ని అపహరించిన ఘటన కలకలం రేపింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వేసవి కాలం కావడంతో మహిళలు ఇంటి బయట ఆవరణల నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు అత్యంత చాకచక్యంగా వారి మెడలోని పుస్తెలతాడు, నల్ల పూసల గొలుసులు లాక్కెళ్లినట్లు తెలిపారు. ఘటనా సమయంలో బాధితులు గాఢ నిద్రలో ఉండటంతో దుండగుల కదలికలను ఎవరూ గమనించలేకపోయినట్లు సమాచారం. గ్రామానికి చెందిన మూడు కుటుంబాల్లో ఈ చోరీలకు పాల్పడ్డారు. ఒకే రాత్రిలో వరుసగా మూడు చోట్ల చోరీలు జరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఇటీవల గ్రామ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో పోలీస్ పహారా పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమాచారం అందుకున్న తొర్రూరు పోలీసులు వెంటనే గ్రామానికి చేరుకొని ఘటనా స్థలాలను పరిశీలించారు. బాధితుల నుంచి వివరాలు సేకరించి, క్లూస్ టీం సహాయంతో ఆధారాలను సేకరిస్తున్నారు. సమీ ప ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలిస్తూ అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**ప్రజాక్షం/భూపాలపల్లి :** గ్రంథాలయాలు విజ్ఞానభాండాగారాలు అని మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమంలో భాగంగా సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన అనంతరం గ్రంథాలయ దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా చైర్మన్ బుర్ర కొమురయ్య మాట్లాడుతూ, గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని, గ్రంథాలయాలకు వచ్చి చదువుకోవడం ద్వారా మేదో సంపత్తి పెంచుకొని జ్ఞానాభివృద్ధి పొంది జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చా అని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి భూపాలపల్లి గ్రంథాలయంలో అనేక రకాలైనటువంటి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని చదివి పోటీ పరీక్షలు రాసి మంచి ఉద్యోగం పొందాలని అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ ద్వారా జిల్లా గ్రంథాలయ సంస్థకు రావలసిన గ్రంథాలయం పన్ను త్వరలో మొత్తం చెల్లించుటకు హామీ ఇచ్చినారు. అనంతరం విద్యాశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ, విద్యార్థులు యువత గ్రంథాలయాలను సందర్శించి పుస్తకములను , వార్తా పత్రికలను, చదివి జ్ఞానాన్ని సంపాదించుకొని సమాజ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. జిల్లా గంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తం గా పాఠశాలల్లో 1138 గ్రంథాలయాలు ఏర్పాటు చేయాల ని ఆదేశించారని, పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయుటకు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్ ఎంతో కృషి చేస్తు న్నారని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు. అనంతరం భూపాలపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయానికి ప్రతిరోజు గ్రంథాలయానికి వస్తూ పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న పాఠకురాలు స్రవంతిని సన్మానించి పుస్తకమును బహుకరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు రాజు నాయక్, బొడ్డు అశోక్, సింగల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి, ప్రముఖ కవి ఉపాధ్యాయులు కొలుగూరి సంజీవ రావ, వివేకానంద సేవా సమితి కార్యదర్శి సతీష్,రాణి, రాకేష్, మంజుల పాఠకులు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి కీలక పాత్ర పోషించాలి

### ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సింగరేణి సంస్థ అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి కీలక పాత్ర పోషించాలని, ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుండి సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ నున్న మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాల ఏర్పాట్లపై భూపాలపల్లి ఏరియా లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరైఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, పని గంటలను వృథా చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఉద్యోగి వ్యక్తిగత అభివృద్ధితో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఇతర ప్రభుత్వ సంస్థల్లో లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అ మలు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా సంస్థ రూపొందించే ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఉద్యోగులందరూ సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. వినియోగదారులు సంస్థపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం. ఎస్.కవీంద్ర, ఏజీఎం (ఐఈడి) జోతి, ఏసిఎంఓ డాక్టర్ పద్మజ, కేటికే ఓసీ 3 పిఓ బిక్షమయ్య, ఏరి యా సేఫ్టీ ఆఫీసర్ మాటూరి రవీందర్, డీజిఎం (ఎఫ్ఏ) రాజేశ్వర్ , డీజిఎం (క్వాలిటీ) కృష్ణ ప్రసాద్, ఏరి యా స ర్వే ఆఫీసర్ శైలేంద్ర కుమార్, పర్సనల్ మేనేజర్, ఎస్. శ్యా ం సుందర్, ప్రాతినిథ్య సంఘం ఐఎన్‌టియూసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి.మధుకర్ రెడ్డి, ఉత్తమ ఉద్యోగు లు, వి వి ధ గనులు, విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నా రు.

# అన్ని దానలకన్నా విద్యా దానం గొప్పది

**ప్రజాపక్షం/రేగొండ :** అన్ని అన్ని దానలకన్నా విద్య దానం గొప్పదని మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణ రెడ్డి అన్నారు. శుక్రవారం రేగొండ మండలం లోని పెద్దంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ ఉప సర్పంచ్ సకినాల రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు వేసవి విద్య బోధన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రమణ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో విద్యార్థుల కు ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా గొప్ప కార్యక్రమం అని ఉప సర్పంచ్ రవీందర్ కు అభినందనలు తెలిపారు. విద్య బిఆర్ఎస్ ప్రభుత్వం లో నిరుపేద కుటుంబాలు సైతం చదువు కునే విధంగా అనేక గురుకులాలు ఏర్పాటు చేసిందనీ పేదింటి బిడ్డ కూడ డాక్టర్ అయ్యే విధంగా జిల్లా కొ మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజిలను ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వనీకె దక్కిందని అన్నారు. కార్యక్రమం లో బిఆర్ఆస్ నాయకులు పసుల రత్నాకర్, నివాస్, చందు, బోగి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికి నైపుణ్య శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** మహిళల స్వయం ఉపాధికి నైపుణ్య శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని నర్సంపేట పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. శుక్రవారం రోజున ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ వారి సహకారంతో ప్రతిభా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణా, మగ్గం శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవం, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ ప్రధాన కార్యక్రమం సంస్థ డైరెక్టర్ సహాయ అధ్యక్షతన నర్సంపేట పట్టణంలోని విజ్‌డమ్ స్కూల్ ఆవరణంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీలక్ష్మి రామానంద్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మున్సిపాలిటి చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళ మహిళలకు ఉపాధి లేకపోవడం వలన, ఉపాధి అవకాశాలు లేనందున వారు ఉపాధి కొరకై ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితులు ఏర్పడతాయని, అటువంటి పరిస్థితులలో మహిళలకు, పిల్లలకు అనేక ఇబ్బందులు కూడా గురయ్యే అవకాశాలు ఉంటాయని, దీనిని నిరోధించడానికి ఇటువంటి నైపుణ్య శిక్షణలు ఇవ్వడం ద్వారా మహిళలు వాళ్ళ స్వయం ఉపాధి ఉపాధి మార్గాలను ఏర్పరచుకొని స్వయం సొలంబన సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ ఎం. అజయ్ కుమార్, నర్సంపేట పట్టణ వార్డు కౌన్సిలర్స్ జూలూరి రోజా రాణి, శ్రీరామోజీ రోజా రాణి, వేల్పుల శ్రీలత, ఏసిడిపిఓ జ్యోతి, ట్రైనర్స్ శ్వేత, సంధ్య, షరీఫా, ప్రతిభా సేవా స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గిరిగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సేవా సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, బోయిన వెంకటస్వామి,

## బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

**ప్రజాపక్షం / నర్సంపేట :** మైనర్ బాలికపై అత్యాచారం జరిపిన బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పట్టణంలోని టిజెఎస్ కార్యాలంలో శనివారం ఆయన మాట్లాడుతూ దైవభక్తి, స్త్రీల మీద మాకు ఎక్కడలేని గౌరవం ఉన్నట్లు బహిరంగ సభల్లో ,ప్రెస్ మీట్ లలో గొప్పగా చెప్పుకునే బిజెపి జాతీయ రాష్ట్ర నాయకులకు బండి సాయి భగీరత్ దుర్మార్గం కనిపించడం లేదా అని అంబటి శ్రీనివాస్ అన్నారు. తండ్రి అధికార బలాన్ని అడ్డుపెట్టుకొని విచ్చల విడితత్వంతో పరాయి ఆడపిల్లలను ముఖ్యంగా మైనార్టీ తీరని ఆడపిల్లలను నిత్యం వేధిస్తూ వెంటపడే క్రూర మనస్తత్వం కలిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడైన బండి సాయి భగీరథు ను తక్షణమే అరెస్టు చేయాలని, మహిళలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఏమాత్రం గౌరవం ఉన్న తక్షణమే బండి సంజయ్ కుమార్ ను మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని అతని చేతిలో అధికారం ఉన్నంతసేపు మైనర్ బాలికను న్యాయం జరగదని, మైనర్ బాలికను ఎప్పుడు మేజర్ అని కేసును తప్పు తోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. వాస్తవంగా చాలా కాలం నుంచి ఆ అమ్మాయి మైనర్ అని తెలిసి నప్పటికీ ఆమెపై అత్యాచారం చేయడం రేప్ కింద వస్తుంది సెక్షన్ 65 (2) బిఎన్ఎస్ చట్టం క్రిందికి వస్తుందని, సెక్షన్ 6 పోక్సో ఆక్ట్ క్రింద వర్తిస్తుందన్నారు. బాధితురాలి వయస్సు నేటితో లెక్క కట్టవద్దు మొదటిగా ఆమెపై అత్యాచారం జరిపిన రోజు చూస్తే ఆమె మైనర్ కాబట్టి వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలన్నారు. కోర్టుల స్పందన కూడా హాస్యాస్పదంగా ఉందని, ఈ విషయంలో రాష్ట్ర పోలీసు తీరు కూడా సరిగ్గా లేదని, మామూలు ప్రజలు ఇలాంటి కేసులు ఉంటే వారిని ఎన్కౌంటర్ పేరుమీద ఈ ప్రభుత్వం హత్యలు చేస్తాయి, కానీ బండి సాయి భగీరథ కేసులో ఎందుకు అరెస్టు చేయడం లేదని, పైగా అతనికి బెయిల్ వచ్చే విధంగా అధికార వ్యవస్థలు తహతహలాడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్, బోనగాని రవీందర్, మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు

## మెట్టుగుట్ట దేవస్థానంలో మాస శివరాత్రి పూజలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ మెట్టుగుట్ట దేవస్థానంలో శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా ఉదయం శ్రీ మెట్టు రామలింగేశ్వరస్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహిచి అనంతరం యాగశాలలో రుద్ర హోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించి అభిషేకం చేశారు. రామాలయంలో విశేష అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ సత్యనారాయణ ఆధ్వర్యంలో అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మలచే నిర్వహించగా ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకు లారీల తరలింపు..

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటలో వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి లారీలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ధాన్యం తరలింపులో జాప్యం కారణంగా రైతుల ఇబ్బందులు ఎదురుకుంటున్న విషయమై పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరాంరెడ్డి శివ్వంపేట ప్రధాన రహదారిపై వెళ్తున్న లారీలను ఆపి కొనుగోలు కేంద్రాలకు తరలించారు. నిల్వ ఉన్న ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, సీఈఓ మధుయాదవ్, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

## ధాన్యాన్ని త్వరితగతిన అన్‌లోడ్ చేయాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని దొంతి గ్రామ కామాక్షి రైస్‌మిల్లును శుక్రవారం నర్సాపూర్ ఆర్‌డిఓ రామకృష్ణ, తహసీల్దార్ కమలాద్రిలు పరిశీలించారు. వడ్లను ఎప్పటికప్పుడు వెంటవెంటనే అన్‌లోడ్ చేయాలని యాజమాన్యానికి అధికారులు సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఆయన వెంట ఐకేపీ ఎపిఎం పెంటాగౌడ్, సిసిలు, అధికారులు, రైతులు ఉన్నారు.

## ఆడపిల్ల పుట్టిందని ఉచిత ప్రసూతి

**ప్రజాపక్షం/రామాయంపేట:**సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్షను తొలగించాలనే మంచి ఉద్దేశ్యంతో బాలాజీ నర్సింగ్ హోం ఆడపిల్ల పుడితే ఉచిత డెలివరీ అనే హామీని ఇచ్చి నెలబెట్టుకుంది. హైద్రాబాద్‌లోని ఉప్పల్‌కు చెందిన ఆవుల గీత అనే మహిళ ప్రసవం కోసం ఈనెల 11న రామాయంపేటలోని బాలాజీ నర్సింగ్ హోంలో చేరారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హేమరాజ్‌సింగ్ నేతృత్వంలోని వైద్య బృందం ఆమెకు శాస్త్ర చికిత్స చేయగా ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఆసుపత్రి యాజమాన్యం మాసుల రామరాజు ఇచ్చిన హామీ మేరకు ఆడపిల్ల పుట్టినందుకు గాను వైద్య ఖర్చులు, ఆపరేషన్ ఖర్చులు ఏవీ తీసుకోకుండా పూర్తిగా ఉచితంగా వైద్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

## మూడు ఆవులు గోశాలకు తరలింపు



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో రోడ్లపై ఒంటరిగా తిరుగుతున్న పశువుల విషయంలో ధర్మపురి పోలీసులు కొరడా జులిపించారు.పోలీసు శాఖ,మున్సిపల్ పక్షాన ఇప్పటికే పశువుల యజమానులకు పలు మార్లు హెచ్చరికలు జారీ చేసిన విషయం తెల్సిందే.ఈ నేపథ్యంలో చాలామంది యజమానులు బాధ్యతగా స్పందించి పశువులను జాగ్రత్తగా సంరక్షించుకుంటున్నారు.కాగా శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారులపై యజమానులెవరూ లేకుండా మూడు ఆవులు స్వేచ్ఛగా తిరుగుతూ ప్రజలకు,వాహనదారులకు ఇబ్బందులు కల్గించడంతో వాటిని పోలీసులు, మున్సిపల్ సిబ్బంది తాటిపెల్లి గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రతకు భంగం కలిగించే విధంగా పశువులను రోడ్లపై వదిలేయడం తీవ్రమైన నిర్లక్ష్యంగా పరిగణించి అట్టి పశువుల యజమానులపై చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.పట్టణ ప్రజలు,పశువుల యజమానులు పోలీసు, మున్సిపల్ శాఖ కు సహకరించి పట్టణంలో శాంతిభద్రతలు,ట్రాఫిక్ నియంత్రణ,పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని ఎస్సై మహేష్ కోరారు.

## రైతులకు పంట మార్పిడి, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో లో శుక్రవారం,, నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని కరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పొలాస పరిశోధన సైంటిస్ట్ డాక్టర్ స్పందన భట్ ,శాస్త్రవేత్త సుమలత పాల్గొని రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధిక ఎరువులు వాడకం మానుకోవాలని ,సేంద్రియ వ్యవసాయం పైన దృష్టి పెట్టాలని ,పచ్చి రొట్ట సాగు ,పంటల మార్పిడి వరిలో సన్న రకాలను బిపిటి 5204,కే ఎన్ ఎం 16 38 ,జేజిఎల్ 17 98 ,జైశ్రీరామ్ ,హెచ్ఎంటి వంగడాలను సాగు చేయాలని ,వాతావరణ నీటి కాలుష్యం తగ్గించుకోవాలని పంటల్లో చీడపీడల గురించి రసాయన ,పురుగు మందుల వాడకం పిచికారి చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్,మండల వ్యవసాయ అధికారిని కరుణ ,వ్యవసాయ విస్తరణ అధికారి అశ్విని,గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న డిఎస్‌పిలకు ఘన సన్మానం




**ప్రజాపక్షం/జగిత్యాల :** శాంతి భద్రతల పరిరక్షణ, పోలీసింగ్ కార్యక్రమాల అమలులో విశేష సేవలందించిన డీఎస్పీలు రఘు చందర్, శ్రీనివాస్ లు బదిలీపై వెళ్లనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బదిలీపై వెళ్లనున్న అధికారులకు శాలువాలు కప్పి,జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో అధికారులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు.ముఖ్యంగా పండుగలు, ఎన్నికలు, ప్రత్యేక బందోబస్తు విధులు,నేర నియంత్రణ,యువతలో మత్తు పదార్థాల నిర్మూలన వంటి అంశాల్లో అధికారులు సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రతి అధికారి తన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ ప్రజల భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని, అదే పోలీసింగ్‌కు అసలైన గుర్తింపని ఎస్పీ తెలిపారు. విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం ఉంటే ప్రజల ఆదరణతో పాటు ఉన్నతాధికారుల ప్రశంసలు కూడా లభిస్తాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కొత్తగా బదిలీ అయిన ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన సేవా తత్వంతో పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని, తమ అనుభవంతో పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ చేతన్ నితిన్ ,డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు,రఘు చందర్,శ్రీనివాస్, సీఐలు,ఎస్ఐలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మపురి మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుల ఎన్నిక



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పురపా లక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ వేముల నాగల క్ష్మి అధ్యక్షతన శుక్రవారం కో ఆప్షన్ ఎంపికపై ప్రత్యేక స మావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాలుగు కో ఆ ప్షన్ స్థానాలకు ఎన్నిక నిర్వహించగా స్పెషల్ నాలెడ్జ్ మ హిళా కోటాలో ఆశెట్టి మమత,జనరల్ కోటాలో గరిగె అ రుణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే మైనారిటీ మ హిళా కోటాలో మొహ్మద్ నఫీజ్ సుల్తానా,జనరల్ కోటాలో షౌకత్ పాషాలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ మామిల్ల శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులను చైర్ పర్సన్ నాగలక్ష్మి , వైస్ చైర్మన్ ఐ.రామయ్య, కమిషనర్ శ్రీనివాసరావులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సంగి ఆనంద్, చీపిరిశెట్టి రాజేష్, ఎస్.సంతోషి, జక్కు పద్మ, అయ్యోరి వేణుగోపాల్, వొజ్జల లక్ష్మ ణ్, కె.పవన్ కుమార్, వి.విజయ్ బాబు, వి.రమాదేవి,జె.సువర్ణ, వి.నాగలక్ష్మి , చుక్క సంధ్య, ఎం.ప్రశాంత్ టౌన్ ప్లానింగ్ అధికారి కె.శ్రీనివాస్, మేనేజర్ బాలె గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్యాల గంగాధర్ పాల్గొన్నారు.

## నిరంతరాయ విద్యుత్ సరఫరా

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిస్తున్నామని జనగామ ఎస్ఈ సంపత్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘనపూర్ డివిజన్ పరిధిలోని ఘనపూర్, చిల్పూర్ మండలాలలో డీఈ బి సారయ్యతో కలిసి ఎన్పీడీసీఎల్ జనగామ ఎస్ఈ చెరుకు సంపత్ రెడ్డి పర్యవేక్షించారు.డివిజన్ పరిధిలోని ఘనపూర్ మున్సిపల్ పరిధిలోని శివునిపల్లి 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం, చిల్పూర్, రాజవరం 33/11 కేవీ సబ్ స్టేషన్లో పర్యటించి విద్యుత్ సరఫరా గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో ఈ వేసవిలో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిస్తున్నామన్నారు. జిల్లా పరిధిలో వేసవికంటే ముందే ప్రత్యేక ప్రణాళికలతో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిస్తున్నామన్నారు. వినయోగదారులు అత్యవసర సమయాలలో టోల్ ఫ్రీ నంబర్ 1912కు సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ పి రణదీర్ రెడ్డి, ఏఈ శివకుమార్, సురేష్, సబ్ ఇంజనీర్ వినీత్ రెడ్డి,లైన్ ఇన్స్పెక్టర్ పెద్ది రెడ్డి, కొమురయ్య, లైన్మెన్లు సుధాకర్, లక్పతి, సాయిబాబా, వెంకటేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుందాం




**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుందామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయితిలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లోని బతుకమ్మ కుంట వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని, మాల కుంటను, అంగడి స్థలాన్ని సర్వే చేయించి కనీలను నాటి అన్యాక్రాంతం కాకుండా భవిష్యత్ తరాలకు భూమిని కాపాడుకోవాలన్నారు. గ్రామంలో రూ.20లక్షల నిధులను ఇటీవల ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మంజూరు చేసినట్లు తెలిపారు. దశల వారీగా పనులను చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆంజనేయులు, వార్డ్ సభ్యులు నవీన్, స్వప్న, వెంకన్న, అరుణ్ కుమార్, రాజు, యాకయ్య, సరోజన, వెంకన్న, సాయిదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓకు సన్మానం



**ప్రజాపక్షం/కొడకండ్ల:** కొడకండ్ల మండల నూతన ఎంపిడిఒగా శంకర్ నాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపిఒకుమారస్వామి, జిపికార్యదర్శి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వరాలయంలో దుబ్బాక కోర్టు న్యాయమూర్తి దంపతుల పూజలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో శుక్రవారం దుబ్బాక కోర్టు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జితేందర్ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ దంపతులకు అర్చకులు స్వామి వారి శేషవస్త్రాలతో సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒలక్ష్మి ప్రసన్న, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, సూపరింటెంట్ వెంకటయ్య, అర్చకులు డివిఆర్ శర్మ, అనిల్ కుమార్, నాగరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.